పత్రికాప్రకటన                                                                                     **కాకినాడ, జూలై 3, 2020.**

ఔత్సాహికులైన చిన్న పరిశ్రమలు స్థాపించ తలచుకునే వారు ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం ఉంటుందని కలెక్టర్డ డి. మురళీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ తన కార్యాలయం నుండి జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులతో జూమ్ యాప్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఔత్సాహికులైన పరిశ్రమలు స్థాపించే వారికి 15 రోజుల్లో అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రీస్టార్ట్ పరిశ్రమలకు మూడు నెలలపాటు విద్యుత్ బకాయిలను రీఎంబర్స్మెంట్ చేయడం జరిగిందన్నారు. రీస్టార్ట్ కంపెనీలు కు పెట్టుబడి నిధి రెండు లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయలు చెల్లించే విధంగా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని రీస్టార్ట్ కంపెనీల తో పాటు ఔత్సాహికులైన పరిశ్రమలు స్థాపించే దలచినవారు ముందుకు వస్తే ప్రభుత్వ పరంగా సహకారం ఉంటుందని కలెక్టర్ డి మురళీధర్ రెడ్డి తెలిపారు

( సమాచార శాఖ చే జారీ )